క్లుప్తంగా

సౌభాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక సత్రంపాడు సౌభాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు చేశారు. భక్తులు సామూహికంగా అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి, శ్రీ లలితా సహస్రనామ పారాయణ, మణిదీప వర్ణన, దేవీఖడ్గమాల పారాయణ చేశారు. ఆలయ అర్చకులు ఊటుకూరి శివ శర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

వైఎస్సార్ సీపీ బూత్ స్థాయి సమావేశం



సమావేశంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు

ఏలూరు రూరల్: 15 డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము నివాసంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు పరిశీలకుడిగా హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు చేపట్టాల్సిన విధులపై చర్చించారు. పార్టీ జిల్లా యూత్ సెక్రటరీ డెక్కత జయరామిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అబ్బిరెడ్డి రంగముత్యాలు, సచివాలయ కన్వీనర్ ఎలగ అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తిన్నెలపై పారిశుధ్య పనులు



పట్టిసం ఇసుక తిన్నెలపై చెత్తాచెదారం తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

పోలవరం రూరల్: పట్టిసం మహాశివరాత్రి ఉత్సవాల సమయంలో ఇసుక తిన్నెలపై పారవేసిన చెత్తా చెదారాన్ని తొలగించే పనులు పట్టిసం గ్రామ పంచాయతీ చేపట్టింది. ఇసుక తిన్నెలపై చిరు వ్యాపారులు, భక్తులు పారవేసిన చెత్తను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు.

నీటి పొదుపు పాటించాలి



సదస్సులో మాట్లాడుతున్న రత్నప్రసాద్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రతివ్యక్తీ నీటిని పొదుపుగా ఉపయోగించడంతోపాటు, నీటిని ఇంకుడు గుంటల ద్వారా భూగర్భ జలాలను అభివృద్ధి చేయవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సీఆర్‌ఆర్ కళాశాలలో విద్యార్థులకు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చిన్నచిన్న నీటి కొలను, చెరువులను సంరక్షించాలని సూచించారు. సమాజంలో ప్రతి జీవీ నీటి కొరతను ఎదుర్కొంటోందని, ఈ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని చెప్పారు. రూరల్ వాటర్ సప్లై శానిటేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎన్‌వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాలు, పరిశ్రమల వ్యర్థాల నుంచి నీరు కలుషితమవుతోందని, శాస్త్రీయ పద్ధతిలో ఈ వ్యర్థాలను శుద్ధిచేసిన తర్వాత మాత్రమే బయటికి విడుదల చేయాలని సూచించారు. భూభాగంపై మూడొంతుల నీరు ఉన్నప్పటికీ జీవనానికి ఉపయోగపడే నీటిశాతం చాలా తక్కువని, నీటిని రక్షించడానికి మొక్కలను విరివిగా పెంచాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ కేపీ రామరాజు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సమాజానికి ఉపయోగ పనులను చేయటం అలవాటు చేసుకోవాలని, తద్వారా క్రమశిక్షణ ఏర్పడుతుందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేపీఎస్ విష్ణు మోహన్, జువాలజీ హెచ్‌ఓడీ చైతన్య కుమార్, మానవత సంస్థ సభ్యుడు ఎం అజయ్‌బాబు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి



రామానగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

ఏలూరు టౌన్: వేసవి కాలంలో ప్రజలు వాతావరణ పరిస్థితులపై జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు. ఏలూరు వెంకటాపురం-2 రామానగర్ కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. వేసవిలో ఎదురయ్యే అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ వడదెబ్బకు గురయ్యే అవకాశాలు వేసవిలో అధికంగా ఉంటాయని, శరీర ఉష్ణోగ్రత పెరగటం, డీహైడ్రేషన్‌తో వాంతులు, ఆయాసంతో తీవ్ర అనారోగ్యం వచ్చే పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. ప్రజలు తమ పనులను ఉదయం 12 గంటల్లోపే ముగించుకోవాలని, సాయంత్రం నాలుగు గంటల అనంతరం పనులు చేసుకోవటం మంచిదని సూచించారు. వేసవిలో వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు వేసవి తాపానికి ఇబ్బందులు పడకుండా ముందుస్తు ఉపశమనానికి ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చాటపర్రు పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి రామాంజనేయులు, హెల్త్ సూపర్‌వైజర్ కిరణ్, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, రమేష్, ఆరోగ్య కార్యకర్త సుమతి, ఎంఎల్‌హెచ్‌పీ నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు రాణి, కోటేశ్వరి ఉన్నారు.

ఎమ్మెల్యే కొఠారుకు బిషప్ జయరావు ఆశీస్సులు



బిషప్ జయరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కొఠారు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): విశాఖ ఆర్‌సీఎం అగ్రపీఠాధిపతిగా ఇటీవల అదనపు బాధ్యతలు చేపట్టిన బిషప్ పొలిమేర జయరావును ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి శుక్రవారం స్థానిక గ్జేవియర్ నగర్‌లోని బిషప్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు దెందులూరు నియోజకవర్గ ప్రజలకు అబ్బయ్య చౌదరి చేసిన సేవలు ఎనలేనివని, మరోసారి ఎమ్మెల్యేగా తిరుగులేని మెజారిటీతో విజేతగా గెలుపొందుతారని ఆశీర్వదించారు. అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఏలూరు ఆర్‌సీఎం పీఠాధిపతిగా పేద పిల్లలకు విద్య, వసతి సౌకర్యాలతోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోన్న బిషప్ జయరావు తనకు దైవ సమానులని కొనియాడారు. బిషప్ జయరావు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు.

వర్జీనియాకు గిట్టుబాటు ధర



సమావేశంలో మాట్లాడుతున్న వేలం నిర్వహణ అధికారిణి గ్రేసీ మార్గరెట్

కొయ్యలగూడెం: వర్జీనియా పొగాకు మొదటి, రెండు (ఆకురేల్చు) కొట్టులకు సంబంధించి ఉత్పత్తి అయిన పొగాకుకి గిట్టుబాటు ధర లభిస్తోందని వర్జీనియా పొగాకు వేలం నిర్వహణ అధికారిణి గ్రేసీ మార్గరెట్ పేర్కొన్నారు. రైతు ప్రతినిధులతో శుక్రవారం వేలం కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం మొదటి రెండు కొట్లకు సంబంధించి 100 నుంచి 150 బేళ్ల వరకు రైతులు విక్రయానికి పెడుతున్నారని తెలిపారు. రైతు ప్రతినిధులు కొనుగోళ్ల ప్రక్రియలో మరిన్ని కంపెనీల ప్రాతినిధ్యం వహించేలా చూడాలని బోర్డు అధికారులను కోరారు. కాకర్ల నంది, ఎస్‌కే సైదులు, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, గెడా సత్తిబాబు, యాగంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ బోర్డులో నాయకుల ఫొటోలు తొలగింపు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన మెనూ బోర్డులో ముఖ్యమంత్రి, ఇతర రాజకీయ నాయకుల ఫొటోలను తొలగించామని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహాం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

ఏలూరు (టూటౌన్): ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాష్ హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో రాజకీయ నాయకుల ఫొటోలను తొలగించామన్నారు. దినసరి ఆహార పట్టికలోనూ సీఎం, రాజకీయ నాయకుల ఫొటోలపై స్టిక్కర్లు అతికించామని జేడీ తెలిపారు.

హీరో మెగా సర్వీస్, ఎక్స్ఛేంజ్ కార్నివాల్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సాయి స్వర్ణ హీరో షోరూం ఆధ్వర్యంలో ఏలూరు వన్‌టౌన్‌లోని పేరయ్య కోనేరు రామకోటి గ్రౌండ్‌లో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మెగా సర్వీస్, ఎక్స్ఛేంజ్ కార్నివాల్ నిర్వహించనున్నట్టు ఆ షోరూం జనరల్ మేనేజర్ ఏవీ సోమేశ్వరరావు, హీరో కంపెనీ టెరిటరీ సర్వీస్ మేనేజర్ మనోజ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అతితక్కువ డౌన్ పేమెంట్‌గా రూ.99 చెల్లించి హీరో స్కూటర్ పొందవచ్చని, రూ.3,999 డౌన్ పేమెంట్ చెల్లించి మోటార్ సైకిల్ కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. ఎంపిక చేసిన వాహనాల కొనుగోలుపై రూ.10 వేలు వరకు క్యాష్ బ్యాక్ ఆఫర్ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కస్టమర్లకు కంటి, దంత, సాధారణ వైద్య పరీక్షలు చేస్తామని, ప్రతి గంటకు లక్కీ డ్రా తీసి ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. హీరో మోటార్ సైకిల్, స్కూటర్లు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్ కాలనీలో పోలీసుల కవాతు



వైఎస్సార్ కాలనీలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంతమైన వాతారణాన్ని కల్పించేందుకు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పటిష్టమైన చర్యలు చేపట్టారని, ప్రజలు నిర్భయంగా ఓటు వేసేందుకు ముందుకురావాలని ఏలూరు వన్‌టౌన్ సీఐ ఎస్ రాజశేఖర్, రూరల్ ఎస్సై రాజారెడ్డి కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ మేరీ ప్రశాంతి, డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఏలూరు వైఎస్సార్ కాలనీలో సాయుధ బలగాలతో కలిసి శుక్రవారం ఫుట్‌పెట్రోలింగ్ నిర్వహించారు. ఏలూరు నియోజకవర్గంలో ఓటున్న ప్రతి వ్యక్తీ ప్రలోభాలకు గురికాకుండా భయం, పక్షపాతం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో ఇతర పార్టీలకు చెందిన క్యాడర్‌ను దూషించటం, నేతలపై అసత్య ప్రచారం చేయటం, ఆయా వర్గాల మధ్య వైషమ్యాలు, గొడవలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా మరింత పెంచారని, అసాంఘిక శక్తులకు అవకాశం లేకుండా ప్రజలు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.

జనం మెచ్చిన జగన్ పాలన



సంక్షేమ పథకాల పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న నాయకులు

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్ర ప్రజలు మెచ్చారని ఏలూరు ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. శుక్రవారం కోటేశ్వరదుర్గాపురం పంచాయతీ పరిధి మాదవపురంలో వైఎస్సార్ సీపీ నాయకులు 'మేం సిద్ధ.. మా ఊరు సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి అభివృద్ధి పనులను వివరించారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిందన్నారు. ఐదేళ్ల పాలనలో రోడ్లు, తాగునీటి సరఫరా అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అనంతరం కూడలిలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ రెండోసారి అధికారంలోకి రావాలని ప్రజలు నినదించారు. సంక్షేమ పథకాల పోస్టర్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ వర్రీ లక్ష్మీదుర్గ, పార్టీ నాయకులు బాపనయ్య, వర్రీ నారాయణరావు, గండి బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణితం పరీక్షకు 4,778 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు నియోజకవర్గంలోని 20 కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన పదో తరగతి గణితం పరీక్షకు 4,304 మంది విద్యార్థులకు 4,235 మంది హాజరయ్యారు. 69 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 801 మందికి 543 మంది హాజరు కాగా 258 మంది గైర్హాజరయ్యారు. చాటపర్రు హైస్కూల్‌లో 244 మందికి 220 మంది, ప్రైవేట్ విద్యార్థులు 99 మందికి 72 మంది హాజరయ్యారు. సత్రంపాడు హైస్కూల్‌లో 290 మందికి 285, శనివారపుపేట హైస్కూల్‌లో 237 మందికి 234, ప్రైవేట్ విద్యార్థులు 69 మందికి 47, గవరవరం శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రైవేట్ విద్యార్థులు 170 మందికి 113 మంది హాజరయ్యారు. సెయింట్ థెరిస్సా పాఠశాలలో 300 మందికి 296, కేపీడీటీ హైస్కూల్‌లో 240 మందికి 235, సుబ్బమ్మ దేవి హైస్కూల్‌లో 300 మందికి 295, సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ స్కూల్‌లో 300 మందికి 298 మంది హాజరయ్యారు. కేకేఆర్ గౌతం స్కూల్‌లో 236 మందికి 230, రవీంద్రభారతి స్కూల్‌లో 193 మందికి 188, న్యూ జనరేషన్ ఐకాన్ యూపీ స్కూల్‌లో ప్రైవేట్ విద్యార్థులు 162 మందికి 103, ఏఆర్‌డీజీకే హైస్కూల్‌లో 230 మందికి 229 మంది, కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో 340 మందికి 338 మంది హాజరయ్యారు. గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో 320 మందికి 315, తూర్పువీధి శ్రీ కృష్ణ దేవరాయ మున్సిపల్ హైస్కూల్‌లో 290 మందికి 290, జేఎంజే ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో 240 మందికి 239, అమలోద్భవి హైస్కూల్‌లో 340 మందికి 339, నారాయణ హైస్కూల్‌లో 204 మందికి 204, బాలగంగాధర్ తిలక్ స్కూల్‌లో ప్రైవేట్ విద్యార్థులు 139 మందికి 98 మంది, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ప్రైవేట్ విద్యార్థులు 120 మందికి 78 మంది హాజరయ్యారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	22	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	16	చిక్కుడు కాయలు	68
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	60
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	05,07,10
బెండకాయలు	20	కంద	60
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	34
కాకర కాయలు	30-40	కీరా దోస	34
బీరకాయలు	28	ఫ్రెంచ్‌బీన్స్	80
బీరకాయలు (పందిరి)	36	అల్లం	160
క్యాబేజీ	28	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	34-38	పాలకూర	10
దొండకాయలు	20	చుక్కకూర	10
బంగాళదుంపలు	28	తోటకూర	10
ఉల్లిపాయలు	24-26	గోంగూర	08
గోరుచిక్కుడు	36	పుదీనా	05
దోసకాయలు	16	బఠాణీ	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	74
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	28

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	10
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	42
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	31

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	17
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	23
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	19
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	27
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	27
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	18
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

సమతుల ఆహారంతోనే ఆరోగ్యం



అంబేడ్కర్ నగర్ ఏరియాలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

ఏలూరు (టూటౌన్): ఆకుకూరలు తినండి.. ఆరోగ్యంగా ఉండండి, చిరుధాన్యాలు తినండి.. చిరకాలం జీవించండి అనే నినాదంతో పోషణ పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేడ్కర్ నగర్ ఏరియాలో 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏలూరు అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ ఎ.పద్మావతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పాలు వంటి పోషక విలువలతో కూడిన ఆహార సమతుల్యాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టార్-1 సూపర్ వైజర్ బి.మంగ, ఏఎన్ఎం బేగం, మహిళా పోలీసు ఎం.సంధ్యారాణి, సౌఖ్య, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆయాలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

జగన్‌తోనే పథకాల కొనసాగింపు



ప్రగడవరంలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ జానకిరెడ్డి, జెడ్పీటీసీ నీరజ

చింతలపూడి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం, యర్రంపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో శుక్రవారం మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమం బూత్ కన్వీనర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జానకిరెడ్డి మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో హామీలన్నీ అమలుచేసి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించారని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు చేకూరిన పథకాల లబ్ధిని వివరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఇచ్చే అబద్ధపు హామీలను నమ్మవద్దని ప్రజలను కోరారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్ అన్నారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్, అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, సిద్ధం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శింగిరెడ్డి భరత్‌రెడ్డి, ప్రగడవరం ఉపసర్పంచ్ ఎస్ రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ గాలంకి నాగేశ్వరరావు, రఘునాథరెడ్డి, శీలం ధర్మారావు, నున్నా గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

భీమడోలు: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం భీమడోలు మండల వైఎస్సార్ సీపీ పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ (కురెళ్లగూడెం), ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు (భీమడోలు) మూడో సారి పదవులు వరించాయి. అధికార ప్రతినిధులుగా భలే విష్ణునారాయణ (ఆగడాల లంక), గుల్లిపల్లి సుదర్శన్‌రావు (పూళ్ల), కార్యదర్శులుగా పంతుల రమేష్ (సూరప్పగూడెం), మానుకొండ గాంధీ (కోడూరుపాడు), కోశాధికారిగా సవలం నాని (వడ్లపట్ల), జాయింట్ కార్యదర్శులుగా నున్నా నాగేశ్వరరావు (పెదలింగంపాడు), అల్లు శ్రీనివాసరావు (పూళ్ల), భలే కిషోర్ (ఆగడాలలంక), కార్యనిర్వాహక సభ్యులుగా కాలి రవికుమార్ (పోలసానిపల్లి), ఆకుల ప్రసాద్ (భీమడోలు), పూలఖండం మధు (పూళ్ళ), పందుల మణెమ్మ (భోగాపురం), కూరపాటి వెంకట లక్ష్మీ (పూళ్ళ)లను నియమించారు. విజయానికి పార్టీ శ్రేణులను కలుపుకుని నాయకులు తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.